# దేవుడా నీవెక్కడున్నావ్?

యమునకి పెళ్ళి అయిపోయింది. మొట్ట మొదటిసారి అత్తవారింటికి వెడుతోంది. యమునకి కన్నీళ్లు ఆగటంలేదు. రెండు మైళ్ల దూరంలో వున్న బస్ రోడ్డు దగ్గరకి యీ బండీలో ప్రయాణం. చిన్నప్పటినించీ పెరిగిన ఆ వూరుని వదిలివుండాలి అనేసరికి యమునకి దుఃఖం పెల్లుబుకుతోంది.

దారినపోయేవాళ్లు బండిలోకి తొంగిచూసి "యమునా! అత్తగారింటికి యెల్లిపోతూన్నా వామ్మా" అని పల్కరించి మరీ వెడుతూన్నారు. బండీ వెంట నలభై యేళ్ల గంగులు దుడ్డుకర్ర భుజాన వుంచుకుని నడుస్తూన్నాడు. యమునకి తన చిన్నతనం యీ వూరిలో పెరిగి పెద్ద కావటం అన్నీ ఒక్కొటీ గుర్తుకి వస్తూన్నాయి.

అయిదేళ్ల పిల్లగా వున్నప్పుడే తల్లిదండ్రులని పోగొట్టుకున్న యమునని మేనత్త రాజమ్మ కంటికి రెప్పలా పెంచి పెద్దచేసింది. పిల్లలులేని రాజమ్మకి యమున స్వంత బిడ్డ కంటే యెక్కువే అయిపోయింది. తనది పల్లెటూరే అయినా రెండు మైళ్ల దూరంలో వున్న హైస్కూలుకి పంపి పదో తరగతి పాస్ చేయించి "ఇంక చాలులేమ్మా" అంది. యమున "కొత్తగా కాలేజీ వచ్చిందిగాఇంటర్ కూడా చదువుతా అత్తా" అని మారాంచేసి కాలేజీలో చేరేసింది. పొలం గట్టుమీదనుంచి పంటకాలువలు దాటుతూ వెళ్లిరావటం అలవాటు అయిపోయింది. హైస్కూలప్పుడు పది మంది ఆడపిల్లలు జతగా వున్నా కాలేజీనాటికి ఒక్క వసంత తోడు మిగిలింది. అబ్బాయిలు చాలా మందే వున్నారు. యమునా, వసంతా ప్రాణస్నేహితుల్లా వుండి కల్సి చదువు సాగించారు. యమున బాల్యస్నేహితుడు ప్రెసిడెంటు కొడుకు సుందరం. అతను అందంగా, హుషారుగా వుంటాడు. చదువులోనూ ఫస్టే. ఈ వూరి పిల్లలంతా ఒక గ్రూపుగా కాలేజీకి వెళ్ళి వస్తూవుండటంలో ఆడపిల్లలమే అనే భయం లేకపోయింది యమునకీ, వసంతకీ.

గారు మొత్తానికి యీ యిద్దరమ్మాయిలే కాలేజీ చదువుకి వెళ్ళారని అందరూ గౌరవంగా చూసేవాళ్ళు. యమున అంటే చాలా మందికి మరీ యిష్టం. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ, ఆడుతూ పాడుతూ తిరుగుతుంది. ఆ అమ్మాయి అంటే ఆ వూరి కోవెల పూజారిగారి దగ్గరనుంచి, రౌడీ గంగులువరకూ గౌరవమే. గంగులు తాగుబోతే అయినా మంచివాళ్ళకి మంచివాడు, చెడ్డవాళ్ళకి చెడ్డవాడు. గంగులు చిన్నప్పుడు రాజమ్మగారి యింట్లో పాలేరుగా చాలా యేళ్ళు పనిచేశాడు. నెమ్మదీ మంచితనం వీటికి మించి ఆత్మాభిమానం వున్నవాడు. రాజమ్మగారి ఆర్థిక స్థితి సరిగాలేక గంగులు పెద్దవాడైనాడని మాన్పించి మరొకర్ని పెట్టుకుంది. గంగులు ప్రెసిడెంటుగారి యింట్లో నౌకరీకి కుదిరినా ప్రతి రోజూ వచ్చి రాజమ్మనీ, యముననీ చూచి వెళ్ళటం అలవాటైపోయింది.

"తల్లెమ్మా, సతువుతూండావా" అని ఆత్మీయంగా పల్కరించి రెండు జామికాయలో, తాటిపళ్ళో తాటిముంజలో యిచ్చి వెళ్ళిపోయేవాడు. తల్లిదండ్రులు లేని యమున అంటే వాడికెందుకో చాలా యిష్టం.

"తల్లెమ్మా. నువు బాగా సదివి పేద్ద వుద్యోగం సేస్తావా! లేకుంటే జమీందారు బాబులాంటి కుర్రోడిని పెళ్ళాడతావా!" అని అడిగేవాడు. రాజమ్మ కూడా గంగులుని అప్పుడప్పుడూ పిండివంటలూ వూరగాయలూ అవీ పెట్టి చిన్నచిన్న పనులు చేయించుకుంటూ వుంటుంది.

రోజులన్నీ ఒకే మాదిరిగా జరగవు కదా!

ప్రెసిడెంటుగారి ఇంట్లో వాళ్ళ అమ్మాయి పెళ్ళి ఆర్భాటంగా జరిగింది. అందరు బంధువులు వెళ్ళిపోయారు. కానీ వాళ్ళ వెండికంచం పోవటంలో ఆ దొంగతనం గంగులుమీద పడింది.

రెక్కల కష్టంతో, న్యాయంగా, నీతిగా బ్రతుకుతూ గంజినీళ్ళే తాగే గంగులు నిర్దోషి అని ఆ వూళ్ళో అందరికీ తెల్సు. కానీ ధనమదంతో కళ్ళు పొరలు కమ్మిన ప్రెసిడెంటుగారి పెద్ద అబ్బాయి గంగులుని నడివీధిలో నిలబెట్టి 'హంటర్' పెట్టి బాదేస్తూంటే వూరు వూరంతా నిలబడి చూస్తూ వుండిపోయింది. ఇది అన్యాయం అన్న మాట ఒక్కరి నోటి వెంట రాలేదు. కానీ తొమ్మిదో తరగతి చదివే యమున గుమ్మంలోనించి వస్తూ యిది చూసి విషయం తెల్సుకుని ఆవేశంతో వూగిపోయింది. అంతే ముందుకెళ్ళింది. పొతికేళ్ళ పరమేశ్వర్ చేతిలోని 'హంటర్' కూడ లాక్కుని "ఆగు. గంగులు దొంగ అని నిరూపిస్తావా? నిరూపించకుండా యిలా కొట్టే అధికారం నీకెవరిచ్చారు?" బిగ్గరగా అరిచింది. అంత చిన్న పిల్ల యమునలో అంత ధైర్యం వుందనిగానీ అలా వచ్చి అతన్ని నిలదీసి అడుగుతుందనిగానీ అనుకోనివాళ్లంతా నోరు తెరుచుకుని చూస్తూవుండిపోయారు.

ప్రెసిడెంటుగారి చిన్న కొడుక్కి యీ వార్త అంది పరుగున వచ్చాడు. యమున పరమేశ్వర్‌ని దబాయిస్తోంది. పరమేశ్వర్ చదువుకున్న మూర్ఖుడు. సుందరం అన్నగార్ని ఇంట్లోకి తోసి యమునని శాంతపర్చి పంపేశాడు. గంగులికి తగిలిన దెబ్బలకంటే దొంగ అన్న మాటకి అవమానం, అభిమానం యెక్కువై పోయింది. నడివీధిలో అందరి ముందూ తనకి కల్గిన పరాభవం అతనిలో అగ్ని రగులుస్తోంది. దీనికి ప్రతీకారం తీర్చుకోవాలి అన్న తహతహ అతగాడిలో వృద్ధి పొందింది.

ఆ కంచం తీసింది వాళ్ళ చుట్టాల కుర్రాడే అనీ, దాన్ని అతను అమ్ముతూ పట్టుబడ్డాడనీ ఆ వూళ్లో అందరికీ తెల్సిపోయింది. గంగులకి అణువణువూ దహించేస్తూంది. రెండు నెలల తర్వాత పరమేశ్వర్ ఒక్కడూ దొరికాడు. అంతే చావబాదేసి ఇంటికి వచ్చేశాడు గంగులు. కానీ కల్గిన కామందులు వూరుకుంటారా! లేనిదొంగతనాలు అంటగట్టి గంగులిని జైలుకి

గోవిందరాజు సీతాదేవి

వంపారు. ఆరు నెలలు శిక్ష అనుభవించి వచ్చిన గంగులు నిజంగానే దుర్మార్గుడిలా మారిపోయాడా అని భయపడిపోయారు యమునా, రాజమ్మలూ. దొంగ కూలిపని కూడా యెవరిస్తారు: పని దొరక్క వస్తులున్న గంగులు పూళ్లోవాళ్లని బెదిరించి దౌర్జన్యం చేసే బ్రతకటం మొదలుపెట్టాడు. ఇది నచ్చని యమున గంగులుతో మాట్లాడటం మానేసింది. అయినా వాడు రావటం మానలేదు.

"తల్లెమ్మా! నేనేం పాపం చేశానూ.... బుల్లీ, పలకవా!" ప్రాధేయపడ్డాడు. ఇది వరకు సొరకాయ పంచా తలకి ఓ తువ్వాలూ, యేదో చిరుగుల చొక్కాతో వుండే గంగులు జైలునుంచి వచ్చిన తర్వాత పెద్ద గళ్ళ లుంగీలూ, చారల బనీనూ, నడుముకి వడ్డాణం అంత వెడల్పు బెల్టుతో, చేతిలో పెద్ద దుడ్డుకర్రతో చూసేవాళ్ళకి భయం కల్గేలా వుండేవాడు. ఇతని వాలకం నచ్చని యమున తన అయిష్టాన్ని చెప్పేసింది. గంగులు తన లుంగీవైపూ, బెల్టువైపూ ఒకసారి చూసుకుని మెడలో కట్టిన పెద్ద కర్చీఫ్ విప్పి క్రిందపడేసి పెద్దగా నవ్వేస్తూ "తల్లెమ్మా; సంపేస్తివి గందమ్మా! ఈ బట్టలు బాగులేవు. నిజమే. కానీ లోకంకోసరం కొన్ని మనం సేయక తప్పదు. సూడు బుల్లెమ్మా! నేను మంచోడిగా వున్నప్పుడు జేబులో పైస వుండేదా? కానీ యిప్పుడో నోరుతో బతికేత్తున్నా. అంతే ... సత్యపెమాణంగా." అన్నాడు.

"నేను నీతో ఇదివరకులా మాట్లాడాలంటే ఒక్క షరతు" అంది యమున.

"చెప్పు బుల్లెమ్మా అచ్చరాలా నడుచుకుంటా" దుడ్డుకర్ర కాలికింద వేసుకుని అతి వినయంగా మాట్లాడే గంగులుని పరీక్షగా చూస్తూ—


"దుర్మార్గపు పనులు చెయ్యకూడదు" అంది యమున.

"అమ్మమ్మా నేనుగా యెవరికీ అన్యాయం సేయను. కానీ అనవొసరంగా నా జోలికి యెవడన్నా వచ్చాడా రకతం కళ్ళజూసేస్తాను. మాటంటా మాటే ఆ...."

"నువ్వు వెళ్ళకుంటే మరొకరు నీ మీదకి రారు గంగులూ."

"పిచ్చితల్లివి! యీ లోకం సంగతి నీకేటి తెల్సు తల్లీ. మంచిగావున్నాడిని బ్రతకనీయదీ లోకం. ఆ మంచే ఆడికి ప్రాణంపోటానికి కారణం అవుద్ది. ఇదిగో తల్లెమ్మా నే అన్న ఈ మాట గురుతుంచుకో.... పెద్దయినాక ఓ జమీందారు బాబుని పెళ్ళాడినంక పిల్లాపాపా....ఇల్లూ వాకిలీ కలిగినాక నే జెప్పింది ఔనో కాదా అని తెల్సుకుందువుగానీ. అమ్మా తల్లెమ్మా ఓ ఆఫీసరు మొగుడిని జేసుకుని నన్నూ నీ యెంటెట్టుకెళ్ళు. నీ ఇంటికాడ యెంచక్కా రకరకాల పూలమొక్కలు పెంచుతా, నీఇంటి వనంతా సేస్తా. యేమ్మా సేస్తావుగందా!"






గంగులు యిలా చాలాసార్లు అంటూవుంటాడు. యమున నవ్వేస్తుంది. ఇది ఆ యిద్దరికీ అల వాటే. గంగులకి పెళ్ళికాలేదు. ముసలితల్లి తప్ప మరెవరూ లేరు.

## 2

యమునా వసంతా కాలేజీకి వెళ్ళి వస్తూనే వున్నారు. పచ్చని చేలగట్ల మీదనుంచి నడు స్తూంటే చల్లటిగాలి వీస్తూంటే అ స్తమిస్తూన్న సూర్యబింబం ఆదో వింత అందాన్ని కల్గిస్తూ వుంటే యమున మనస్సు ఆదోలా ఆయిపోతూ వుంటుంది. చదువు పూ ర్తయి ఈ వూరు వదిలి వెళ్ళిపోవాలంటే ఎలా అని అప్పుడప్పుడూ ఆలోచిస్తూ వుంటుంది. అప్పుడే మేన త్త వరులని వెతకటం ప్రారంభించిందని తెల్సి ఆ వచ్చే వరుడు యెలా వుంటాడో అని రక రకాల ఊహలనీ యేర్పరచుకుంటూ అంత లోనే అబ్బ ...యిప్పటినుంచీ యీ ఆలోచ నెందుకు అనుకుని చదువుమీదకి మనస్సుని తిప్పుకునే యమున యు క్తవయస్సురాలై. పరికిణాలూ వల్లెవాటులేకాక అందమైన చీరెలు కట్టటంకూడా నేర్చుకుంది. అసలే అందమైన యమున యిప్పుడు మరీ అందంగా కన్పిస్తూ వుంది.

కాలేజీలో సుందరం ఓ అమ్మాయి 'ఉమ'కి 'లౌ' లెటర్ రాశాడని ఆ వు త్తరం లెక్చరర్‌కి అందించింది ఉమ. లెక్చరర్ సుందరాన్ని క్లాసునించి పంపేశాడు. ఈ విషయం చిలికి చిలికి గాలివాన అయిపోయింది. సుందరం

లెక్చరర్ క్లాసునే బహిష్కరించేయాలని ూడెంట్స్‌ని కూడగట్టుకున్నాడు. యమునా సంతా క్లాసులకి వెడుతూంటే పిల్చి చెప్పాడు వెళ్ళద్దు' అని. యమున కారణం అంతా ెల్సుకున్నది కనుక సుందర్‌తో ''నీది తప్పు. తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పేయి'' ంది నిర్మొహమాటంగా. సుందరానికి ఒళ్లు ండిపోయింది. యమునకి హైస్కూలు దువునించీ తను సపోర్టుచేస్తూ మంచి స్నేహి డిలా వున్నా యిప్పుడిలా ఆ అమ్మాయి తన ప్పే యె త్తిచూపటం నచ్చలేదు. కోపంగా న్నాడు ''యమునా తప్పుఒప్పుల విషయం దిలెయ్యి. ఆ లెక్చరర్ అంతు చూస్తాం. వ్వు క్లాసుకి వెళ్ళవద్దు'' అన్నాడు. ''ఉహూ ెళ్ళితీరుతాను'' వసంతని లాక్కుని వెళ్ళిపో ింది యమున.

సుందరం ఆగ్రహంతో ఊగిపోయాడు. స్నేహితులు అతన్ని రెచ్చగొట్టారు.

కాలేజీనుంచి ఇంటికి వస్తూ వాగ్వివాదానికి ిగాడు సుందరం యమునతో. ''ఆ లెక్చరర్‌ని ిస్మిస్ చేయించి తీరుతాను. మర్యాదగా ెప్తూన్నాను. రేపు క్లాసుకి వెళ్ళద్దు.''

''నాకు మంచిది అన్నది అక్షరాలా చేసి తీరుతాను. నువ్వే ఒకసారి సరిగా ఆలోచిం ుకో. చేసిన తప్పు దిద్దుకో'' దృఢంగా అంది యమున.

''ఏమిటీ?'' పళ్ళు బిగపట్టి అడిగాడు.

''నాకు పదిసార్లు చెప్పటం అలవాటు లేదు.''

''ఎలా వస్తావో చూస్తాను! గుర్తుంచుకో నువ్వు అబ్బాయివి కాదు! జాగ్ర త్త' గుప్పెళ్లు బిగపట్టి ఆవేశంతో ఊగిపోతూ ఆ దారిన మరో నలుగురు రై తులు నడిచి దగ్గరకి వస్తూవుండ టంతో చరచరా స్నేహితులతో ముందుకు వెళ్ళిపోయాడు. వసంత అప్పటికే భయంతో బిగుసుకుపోయింది. ''రేపు తప్పక వస్తావు కదూ!'' అన్న యమునతో ''చూస్తాను.''అని మళ్ళీ ''పోనీ మానేద్దాం యమునా'' అంది.

''ఛీ ఛీ యింత పిరికితనమా'' యమున కోపంగా అంది.

వసంత ''వస్తానులే'' అని వెళ్ళిపోయింది.

ఇంటికి వచ్చిన యమున మనస్సు మన స్సులో లేదు. సుందరం మంచివాడే. చాలా రోజులుగా స్నేహితుల్లా వున్నారు, ఇదీ నిజమే. కాని యిప్పుడు తను తప్పుచేసి పైగా నన్నూ అతని పనిని సమర్థించమంటే యెలా!

పాపం ఉమకి యిప్పటికే పెళ్ళి సెటిల్ అయిందట. సుందరానికి యెంత చెప్పినా వినే స్థితిలో లేడు. అతని కొ త్తస్నేహితు లందరు వట్టి వెధవలు. వాళ్లతో తిరిగి ఇతనూ చెడిపోతున్నాడని బాధపడిపోయింది యమున. ఏంచేయాలి అని తీవ్రంగా ఆలోచిస్తూ పర ధ్యానగా వున్న మేనకోడలిని చూసి 'ఏమైంది యమునా' అని మరీమరీ అడిగింది రాజమ్మ.

''ఏంలేదు అ త్తా ఆకలిగా వుంది ఏదైనా పెట్టు'' అంటూ వుంటే గంగులు ''తల్లెమ్మా కాలేజీకాడనుంచొచ్చాశావా!''అంటూవచ్చాడు. ''అమ్మో తల్లెమ్మా ఇదిగో గోరింటాకో అంటావుగందా, ఆట్టా తాళ్ళతోపుకాడికి ఎళ్లా. అక్కడ కన్పించింది. అట్టుకొచ్చా. సాలు నామ్మా....చేతులకీ కాళ్లకీ సుబ్బరంగా పెట్టు కోమ్మా'' అని రాజమ్మ పెట్టిన తప్పాలా చెక్కలు రెండు తిని నీళ్లుతాగి వెళ్లిపోయాడు. రాత్రి అన్నం సరిగా తినలేదు. నిద్రకూడా రాలేదు యమునకి.

## 3

కాలేజీకి బయలుదేరి వసంతకోసం ఎదురు చూస్తూన్న యమునకి వసంత తమ్ముడు ఓ చీటీ చేతిలోపెట్టి వెళ్లిపోయాడు.

''యమునా!

కాలేజీలో జరిగిన గోల అప్పుడే మావా

ళ్లకి తెల్సింది. 'వెళ్లొద్దు' అన్నారు. నువ్వు మానేయటమే మంచిదని నా సలహా. ఆలోచించు.''

వసంత.

యమున క్షణం ఆలోచించి ఆ చీటీ చించి పారేసి బయలుదేరింది.

''వసంత రాలేదేమే యమునా'' అంటూన్న మేనత్తకి ''తలనొప్పి వచ్చిందట' అనేసి వెళ్ళిపోయింది.

కాలేజీ గేటులోపల చెట్లకింద కూర్చుని కబుర్లు దంచుతూన్న సుందరం, యమున శ్రీహరి మాష్టారి క్లాసుకి వెళ్లటం చూడలేదు. కానీ స్నేహితులు చూపించారు. ఆవేశంతో లేచాడుగానీ అప్పటికే యమున లోపలికి వెళ్ళిపోయింది.

సుందరం కళ్లు నిప్పులు కక్కాయి. స్నేహితులు అగ్నిలో అజ్యం పోస్తున్నారు. క్లాసుకి వెళ్ళిందే కానీ యమునకి మనస్సు మనస్సులో లేదు. ఉమ స్నేహితురాలు ఓ అమ్మాయి కన్పించి ప్రత్యేకంగా వచ్చి చెప్పింది.

ఉమ శ్రీహరిగారిదగ్గర ప్రైవేటు కూడా చెప్పించుకుంటూ వుంది. సుందరం తనని అవమానపర్చింది అన్న కోపంతో వాళ్ల ఇంటి గోడలనిండా యీ మాష్టారిపేరూ ఉమ పేరూ కల్పి పిచ్చిగా రాశారుట. అది తండ్రికి తెల్సి ఉమని తిట్టటంతో ఆ పిల్ల అభిమానపడి తెల్లవారుఝామున వంటిమీద కిరసనాయిలు పోసుకుని నిప్పు అంటించుకున్నదట. వెంటనే చూసి ఆర్పి హాస్పిటల్లో చేర్చినా, డాక్టర్లు పెదవి విరచి 'ప్రయత్నిస్తాం బ్రతికించటానికి' అన్నారుట. గడగడా చెప్పి వెళ్ళిపోయింది. శ్రీహరి మాష్టారూ క్లాసుకి రాలేదు. ఆయనకి పెళ్ళయి భార్యాపిల్లలు ముగ్గురూ వున్నారు. మంచివాడు అని అందరికీ తెల్సు.

యమున స్థాణువే అయింది. ఉమ జీవితం యిలా అయిందా! భగవాన్. నిర్దోషులకి యిలాంటి శిక్ష యెందుకు వేస్తూంటావ్. బాధపడిపోయింది. ఇంక క్లాసులు లేకపోవటంతో ఇంటిదారిపట్టింది. దీనికంతకీ సుందరం అతని స్నేహితులూ కారణం కదూ! అన్న కోపంతో వాళ్ళకోసం చుట్టూ వెతికింది. కానీ వాళ్ళు కాడలేదు. వెధవలు అనుకుంది కచ్చగా.

కొత్తగా ఇంటర్‌లో చేరిన పోస్టుమాష్టరుగారి అబ్బాయి శ్యాంసుందర్ ''యమునక్కా నేనూ వస్తా నీతో'' అంటూ వెంట వస్తూంటే అతనితో కబుర్లు చెప్తోందే కానీ యమునకి మనస్సు మనస్సులో లేదు. ఊరు దాటి పంట చేలకి దగ్గరౌతూండగా గుబురుగా వున్న చెట్ల చాటునించి సుందరం మరో ముగ్గురు స్నేహితులూ యమునని చుట్టుముట్టారు. యమున నిర్ఘాంతపోయి చూస్తూ నిలబడిపోయింది.

''నామాట కాదన్న నిన్ను ఇప్పుడు నేనేం చేసినా నీకు దిక్కెవ్వరు యమునా?'' అన్నాడు పెద్దగా నవ్వేసి.


యమున అందరి ముఖాల్లోకీ చూసింది. వాళ్ళ ముఖాలు ప్రతిరోజూలాకాక వెర్రి ఆవేశంలో ఊగిపోయే రాక్షసుల్లా మనుషుల రక్తం తాగే పిశాచాల్లా కనిపించారు. అయినా నిర్భయంగా నిలబడి ''మీరేం చేస్తారు నన్ను?'' అంది మండిపడుతూ.


''ఏం చేస్తామా!'' అంటూ ఓ కుర్రాడు ముందుకొచ్చి యమున చెయ్యిపట్టుకున్నాడు. శ్యాంకి కోపంవచ్చేసి ''ఏయ్! ముందు యమునక్క చెయ్యి వదులు'' అంటూ వెనగ్గా వచ్చి ఒక్కటేశాడు ఆకుర్రాడిని. వాడు ''అబ్బా'' అని యమున చెయ్యి వదిలి శ్యాంమీద కలియబడ్డాడు. ''యమునకి, నిక్కర్లు తొడుక్కోటం కూడా రాని నువ్వు బాడీగార్డువా వెధవా, మా మీదకే వస్తావా'' అని మరో రెండు వుచ్చుకున్నాడు. యమున స్థాణువే అయింది క్షణం. ఎన్నో సంవత్సరాలుగా యీదారిన ఒక్కతో నిర్భయంగా నడిచివచ్చే తనని ఇవాళ వీళ్ళు యిలా అటకాయించి అసభ్యంగా చెయ్యిపట్టుకుంటారని కలలోకూడా అనుకోక అలాగే నిల్చిపోయి అంతలోనే అంతలోనే కర్తవ్యం స్ఫురణకి తెచ్చుకుంది. పాపం చిన్నవాడయిన శ్యాంని వీళ్ళు రాక్షసుల్లా బాదేస్తూన్నారు అని. తనని అవమానం నుంచి అడ్డుకోబోయిన శ్యాంని బంతిని తన్నినట్లు తంతూ వినోదిస్తూంటే యమున ఆవేశంతో ఊగిపోయింది.

''ఏయ్! శ్యాంని వదుల్తారా లేదా: లేకుంటే మీ ప్రాణం తీస్తాను'' చుట్టూ చూసింది యే కర్రముక్క కానీ కన్పించదా అని. ఏదీ కన్పించలేదు కానీ సుందరం యమునని పట్టుకుని పమిట గట్టిగా లాగబోయాడు. చిరిగిపోతున్న పమిటని ఓ చేత్తో గట్టిగా పట్టుకునే గిర్రున తిరిగి క్రిందపడివున్న యీతచువ్వని అందుకుంది అతికష్టంతో. చెయిపట్టుకుని దగ్గరగా లాక్కోబోయే సుందరాన్ని యీత చువ్వతో ఛెళ్ ఛెళ్‌మని నాలుగు వాయించింది. ఆదిశక్తిలా సుందరానికి అడ్డం వచ్చినవాళ్ళని ముగ్గురినీ కసితీరేలా బాదేసింది. సుందరం దెబ్బలని తప్పించుకుంటూ యమున చేతిలోని యీతచువ్వనిలాక్కోవటానికి విశ్వప్రయత్నం చేస్తూన్నాడు. యమునమీద కోపం శ్యాం మీదకి మళ్ళి అతనిమీద విరుచుకుపడ్డారు. శ్యాం దెబ్బలబాధ భరిస్తూనే వెర్రిగా కేకలు పెట్టాడు.

''యెవర్రా అదీ! యేంటీ! నేనూ.... గంగుల్ని ఇక్కడున్నా వస్తూన్నానుండండిరా'' అందూ పరుగునవచ్చే గంగులి గొంతువిన్న యమున మరీ ధైర్యాన్ని కూడదీసుకుని సుందరాన్ని మరో నాలుగు వేస్తోంటే అతని స్నేహితులు.

''అమ్మో సుందరం గంగులొస్తూన్నాడురా. వాడికి చిక్కామా మన్ని ప్రాణాలతో వదలడు.






రారా సుందరం" అంటూ అతన్ని లాక్కొని పారిపోయారు.

"తల్లెమ్మా నువ్వామ్మా నీకేమైందమ్మా! విన్నేవ్వరేమన్నారమ్మా'' ఆతురతగాఅడిగాడు గంగులు దుడ్డుకర్రని నేలకేసి కోపంగా కొడుతూ. శ్యాం యేడుస్తూ అంతా చెప్పే శాడు. గంగులు ముఖం కందగడ్డే అయింది.

"నా తల్లెమ్మ జోలికి రావటానికి యెన్ని గుండెలురా ఆడికి" రంకెలేశాడు. అందినంత వరకూ చూశాడు. కానీ అప్పటికే వాళ్ల పారి పోయారు. యమున గంగులుని శాంతింపజేస్తూ చిరిగినపైటని యెలాగో సర్దుకుంటూ అవ మానాన్ని మింగేస్తూ గంగులు వెంట ఇంటికి వస్తూ "గంగులూ జరిగింది జరిగిపోనీయి. నువ్వు వాళ్ళ జోలికి వెళ్ళద్దు'' అంది ఆలో చిస్తూనే.

"టాట్! వాళ్ళని ప్రాణాలతో వదలనుగాక వదలను. తల్లెమ్మా నాకు అడ్డం సెప్పకు'' బ్రతిమలాడాడు గంగులు.

"వద్దు గంగులూ వద్దు. నువ్వు గనక కలగ జేసుకుంటే యిది చాలా పెద్దగోల అవుతుంది. వద్దు. నేనే వాళ్ళకి బుద్ధి చెప్పానుగా. మళ్ళీ అవకాశం వుంటే చూస్తాను. కానీ నువ్వు వెళ్ళకు వెళ్ళావా నామీద ఒట్టు.

"అమ్మా.'' గావుకేక పెట్టాడు.

"నా చేతులు నరికినా బాధపడనమ్మా. కానీ నా తల్లెమ్మ జోలికి వొచ్చిన యెదవల్ని శాతగానోడిలా యిడిచిపుచ్చమనటం దరమ మేనామ్మా!''

"నా మాటంటే మాటే.'' అనేసి ఇల్లు చేరింది యమున. గంగులికి కోపం వచ్చినా ంగి కాస్సేపు కూర్చుని శ్యాంని వాళ్ళింటి గ్గర దించేసి వెళ్ళిపోయాడు. కానీ వాడి నస్సు భగ్గున మండుతూనేవుంది. అయినా యమున మాటని కాదనలేక కూర్చుండి యాడు.

## 4

ఈ విషయం వూరంతకీ తెల్సిపోయింది. జమ్మ నెత్తీనోరూ కొట్టుకుంది "నీ చదు లు మండిపోనూ!'' అని. యమున రెండు జులు కాలేజీకి వెళ్లలేదు. కానీ వూళ్లో సంత ఇంటికి వెళ్లాలన్నానరే చేతిలో ఈత వ్వ వదలటంలేదు. ఈతచువ్వ వూగిస్తూ డిచే యమునని చూసి కొందరు పేర్ల లానే పెట్టారు. "రాణీ రుద్రమ్మ, నాయకు లు నాగమ్మ అనీ, ఝాన్సీ లక్ష్మీబాయి అనీ, దు, ఆదిశక్తి మహంకాళి అనీ'' ఇలా ప్పించీ విన్పించకుండా అంటూనే వుండే ళ్లు.

యమునకి పరీక్షలు దగ్గరపడ్డాయి. రాజమ్మ ద్దే' అన్నా 'రెండేళ్ళ చదువు గంగలో కల టం యెందుకూ అని ధైర్యంగా కాలేజీకి ళ్ళి పరీక్షలు రాసింది. కానీ యమున వెనక ంగులు దుడ్డుకర్ర భుజాన పెట్టుకుని రుగుతూనేవుండేవాడు. ఆ అమ్మాయి పరీక్ష పరు రాసేవరకూ యే చెట్టుకిందో వచ్చే యే జనాన్ని చూస్తూ కాలం గడిపి ఆపైన మున వెంటవచ్చే గంగులికి నమ్మినబంటు నీ, 'మారుతి' అనీ పేర్లు స్థిరపడిపోయాయి. సంత పరీక్షలు రాయకుండానే చదువు ఆపే ంది. సుందరం పరీక్షలు రాయలేదు. మళ్ళీ మునకి కన్పించలేదు కూడా.

పరీక్షలు కాగానే రాజమ్మ అన్నగారింటి మేనగోడలి పెళ్ళికి వెళ్తూ యముననీ తీసుకు వెళ్ళింది. ఆ పెళ్ళికే వచ్చిన వినయ్ దూరపు చుట్టం. అదీకాక యమునకి బావ వరుస అవటంతో అబ్బాయి ఎం.ఏ. పాసైనాడు మంచి వుద్యోగం చేస్తున్నాడని తెల్సుకుని యమునని చూపింది.

"పదివేలిస్తారు.'' అంది. వినయ్ ఆ పెళ్ళిలో యమునని గమనిస్తూనే వున్నాడు.

"కాలేజీ చదువు అప్పుడే ఆపాలా'' అని గునిసింది. కానీ యమునని అందంగా, హుందాగా కన్పించే వినయ్‌లోని సంస్కారం ఆకర్షించి 'సరే' అని తల వూపేసింది. అంతే ఆ వూళ్లోనే పదిహేనురోజులు కాకుండానే పెత్తండ్రి ఇంట్లో యమున పెళ్ళి అయి పోయింది. గంగులు యీ పెళ్ళికోసం బస్తీకి వచ్చాడు.

ఉద్యోగం వూరు తీసుకువెళ్ళిపోతాను అన్న వినయ్‌తో రాజమ్మ "అయ్యో, పెళ్ళి అయిన పిల్లని నా స్వంత ఇంట్లో నాలుగు రోజులైనా వుంచుకోనీ బాబూ! ఆ తర్వాత పంపుతాలే'' అని యెంతో కష్టంమీద అతన్ని ఒప్పించి పల్లెటూరికి తీసుకువచ్చింది. వసంత పరుగున వచ్చి యమునని కౌగలించుకుని, "ఏమిటే పెళ్ళికి వెళ్ళివస్తా అని పెళ్లే చేసు కుని వచ్చేశావు.'' అంది.

"ఏమిటో అంతా కలలా జరిగిపోయింది'' అని రెండు గంటలు కబుర్లు చెప్పింది.

"సుందరం వున్నాడా!'' అడిగింది యమున.

"విశేషంలా ఊళ్ళోనే వున్నాడు వెధవ. వాడి విషయం అడక్కు'' అంది విసుగ్గా.

"పాపం మంచివాడే కానీ....''

"యమునా! నాకు తెలియక అడుగుతా. గంగుల్ని వాళ్ళకు బుద్ధి చెప్పనీయలేదు ఎందుకు? నువ్వు పొరబాటు చేశావు.'' అంది కోపంగా.

యమున నవ్వి "మంచిగా మారతాడని ఆశ 'అంతే'' అని లేచి "కోవెలకి పోదాం.'' అని బట్టలు మార్చుకుని బయలుదేరింది. ఈత చువ్వ విషయం మర్చిపోలేదు యమున. వసంత నవ్వి "ఇంక ఆ చువ్వ నాకివ్వు.'' అంది.

"ఛీఛీ! దీని అవసరం నీకు రాకూడదు.''

అనేసి తెల్సినవాళ్లందరినీ చూసి గుడికి వెళ్ళి భక్తితో నమస్కరించి, "నీ దయవల్లే నేను సుఖంగా వున్నాను ప్రభూ!" అనుకు ప్రసాదం తీసుకుని ఇల్లు చేరిన యమున ఈ చువ్వని మధ్యకి విరిచి అవతల పారేసి ఇం దీని అవసరం లేదులే అనుకుని భోజనం చే నిశ్చింతగా నిద్రపోయింది.

## 5

రాజమ్మ యమునకి కొత్త చీర కట్టబెట్టి సారెసామానుతో బండీ ఎక్కించింది. కన్నీళ్లు ఒత్తుకుంటూ, "యమునా! వారానికో ఉత్తరం రాయి. ఇల్లు చక్కగా దిద్దుకో. వినయ్ బంగారు తండ్రి. నీ అదృష్టంకొద్దీ దొరికాడు అమ్మా! ఎన్నాళ్లు పెంచినా ఆడపిల్లని అత్తింటికి పంపక తప్పదు" అని ఎన్నెన్నో చెప్పి పక్కింటి బుల్లెబ్బాయిని తోడిచ్చి పంపింది. బండి వెంట గంగులు నడుస్తున్నాడు. బండి సాగిపోతోంది. యమునకి ఈ విషయాలన్నీ ఒక్కొక్కటీ గుర్తుకొచ్చి కళ్ల నీళ్లు ధారగా కారిపోతున్నాయి. గంగులు తలెత్తిచూస్తూ, "తప్పు తల్లెమ్మా! అత్తోరింటికి సంతోసంగా యెల్లాలమ్మా!" అన్నాడు. తనకి కళ్లనీళ్లు తిరుగుతిరుగుతూన్నా బలవంతంగా ఆపుకుంటూ. యమునని కబుర్లలోకి దించాడు. ఏదో చెప్తున్నాడు. యమున వింటోంది.

"తల్లెమ్మా! అత్తోరింటికాడ నే గురుతుంటానా?" హఠాత్తుగా అడిగాడు.

"ఎప్పుడూ నిన్ను మర్చిపోలేదు. కానీ గంగులూ! నువ్వు పెళ్ళి ఎందుకు చేసుకోలేదు?" అంది.

"దొంగని ఎవరన్నా పెళ్ళాడతారా?" వాడి గొంతు జీరపోయింది.

"నువ్వా దొంగవి! నిన్ను దొంగ అన్న వాడే దొంగ. అసలా దేవుడనేవాడుంటే దొంగ యెవరో, దొర యెవరో చెప్తాడు." ఈ మాటకి గంగులు పకపకా నవ్వాడు.

"ఎంత పిచ్చితల్లివమ్మా! దేవుడున్నాడా! ఉహూ, దేవుడు లేడు. దేవుడే వుంటే నే పెళ్ళాడదామని మనువు కుదురుసుకున్న రంగిని సూరిగాడు లేపుకుపోతాడా! లేని దొంగతనం నామీదేసి దాన్ని మోసం సేస్తారా! ఇది అన్నాయం అని ఆ దేవుడు అడ్డుకోవొద్దూ! అబ్బో! అట్లా సెప్పాలంటే శానా వుంటాయిగానీ నువ్వెళ్ళగానే ఉత్తరంముక్క రాపించు బాబుతో. లేకుంటే మీ అత్త అన్నం ముట్టదు. నాకూ తోచిసావదు. ఆ పొట్టి ఆపీసుకి కావలా కాయలేక సత్తాను. అమ్మా! బస్ దగ్గిరకొచ్చేశాం. దిగు... ఆ.... జాగ్రత్తమ్మా!"

యమునని దింపి బస్ రాగానే యెక్కించి, కదిలిపోయే బస్సీ, అందులోనించి చెయ్యి వూపే యముననీ చూస్తూ, ఆ....అ.... అంటూ చేతిలో వుండే దుద్దుకర్రని జారవిడిచి కన్నీళ్ళని తుడుచుకోకుండానే చెయ్యి వూపుతూన్న గంగులు కనుమరుగైపోయాడు.


వినయ్ అన్నట్లుగానే యమునని తీసుకుని ఇల్లు చేరాడు. కొత్త కాపురం. చిన్న ఇల్లూ, ప్రాణం ఇచ్చే భర్తా హాయిగా నాలుగు రోజులు దొర్లిపోయాయి. ఈ సంతోషంలోనే మేనత్తకో ఉత్తరం రాస్తూ గంగుల్ని అడిగానని చెప్పు అత్తా అని రాసింది. వసంతకో ఉత్తరం రాసి పోస్టుచేసి, వినయ్ ఆఫీసునించి త్వరగా వచ్చి షికారు వెడదాం అంటే ట్రిమ్‌గా డ్రెస్అయి షికారు వెళ్ళివచ్చింది యమున. తాళం తీస్తూనే పోస్టుమేన్ లోపల వేసిన కవరు తీసి వినయ్ "అరె అప్పుడే నీకు ఉత్తరం యమునా!" అని కవరిచ్చి తను బట్టలు మార్చుకుందుకి వెళ్ళాడు.

బట్టలైనా మార్చుకోకుండానే కవరుపైని అడ్రెస్ చూసి 'అరె వసంత రాసింది' అని కవరు చించింది.

ప్రియమైన యమునా! నీకు రాసే మొదటి ఉత్తరంలోనే ఒక విషాద వార్త రాయక తప్పటంలేదు.

చదవటం ఆపి, యమున భయంగా విషాద వార్త యేమిటి అనుకుని మళ్ళీ గబగబా చదువుకుంది. నీ చేత ఈతచువ్వ దెబ్బలు తిన్న సుందరం ఆ అవమానాన్ని మర్చిపోలేదు. నీ మీద ప్రతీకారం తీర్చుకోవాలని పెద్ద ప్లానే వేశాడుట. కానీ నువ్వు ఒంటరిగా దొరకలేదు. ఆఖరు రోజున నువ్వు వెళ్ళే బండీ అటకాయించి అవమానించాలని యెత్తు వేశాడు. గంగులు నీ బండీవెంట రావడంతో నిన్నేం చేయలేక తప్పించుకుని భర్త దగ్గరకి వెళ్ళిపోయావనే వుక్రోషంతో అవకాశాన్ని పోగొట్టాడని నీ మీది కోపం, కక్ష గంగుల మీదికి తిరిగింది.

నిన్ను బస్ యెక్కించి దుద్దుకర్రని కింద పడేసి నువ్వు వెళ్ళిపోయిన బస్‌వైపే చూస్తూ పరధ్యానంగా వున్న గంగుల్ని వెనకపాటుగా వెళ్ళి వెన్నులో పొడిచేశారు. గంగులు యెదురుగా వెళ్ళలేని పిరికివెధవలు వెనకగా వెళ్ళి తమ కక్ష తీర్చేసుకుని పారిపోయారు.




గంగులిని హాస్పిటల్‌లో చేర్పించినా ప్రయోజనం లేకపోయింది. మీ అత్తయ్య దుఃఖానికి అంతులేదు.

యమున ఇంక ఆ ఉత్తరాన్ని చదవలేకపోయింది. సుందరంమీద కోపం, అసహ్యం ఆ అమ్మాయిని చుట్టుముట్టాయి. బాధగా తల కొట్టుకుంది.

గంగులు ఇలా అవటానికి కారణం నేనేనా! నేనా రోజు వాళ్ళని చావగొడతానంటే 'వద్దు' అని వారించటంవల్లనే కదూ యిప్పుడిలా అయిందీ! బావురుమంది యమున.

వినయ్ ఉత్తరం యెక్కడినించి అని వచ్చి యమున యేడుపు చూసి 'ఏమయింది' అంటూ ఉత్తరం తీసుకు చదివి "అరెరె.... ఎంత అన్యాయం!" అన్నాడు బాధగా.

"ఇంత ఘోరం జరుగుతూన్నా చూడకుండా, ఆ దుర్మార్గులని ఆపకుండా, గంగులిని రక్షించకుండా దేవుడూ నువ్వెక్కడున్నావ్?" వెక్కి వెక్కి ఏడుస్తూ వుండిపోయిన యమునని ఓదార్చలేకపోయాడు వినయ్. ★